# నేత్రోపదేశం

ముకుందరావు అంటే నాకే కాదు నాలాంటి మెంటాలిటీ వున్న చాలా మందికి భయం అతను కనిపించగానే 'ఏదో పనుంది' అనో, 'ఒక గంట ముందు రావల్సిందయ్యా హాయిగా కబుర్లు చెప్పుకునే వాళ్ళం' అనో చెప్పి తప్పించుకుంటూంటాను నా మటుకు నేను

ఇంతకీ అతనంటే ఎందుకు అంత భయం అతనేమన్నా ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటా, ఎల్ ఐ సి ఏజెంటా అనుకోవచ్చు కానీ అదేం కాదు అతను కలెక్టరాఫీసులో సెక్షన్ ఆఫీసర్ కాస్త హోదా వున్నవాడే

అతనికి 'అప్పు' అడిగే టెక్నిక్ తెలుసు

ఎంత యివ్వకూడదని బిగుసుకుని కూర్చున్నా మన దగ్గర్నుంచి ఎంతో అంత పట్టుకుపోయి తీరతాడు అది అతని గ్రేట్‌నెస్, మన వీక్‌నెస్ అనుకోవాలి అంతే

అబ్బాయికి వేలు నలిగిందనో– అమ్మాయిని స్కూల్లో చేర్పాలనో– భార్యని హాస్పిటల్‌కు తీసుకెళ్ళాలనో – ఏదో ఒకటి




ఆ అడగడంలో కూడా ఒక మాడ్యులేషన్ ఆకాశవాణిలో క్యాజ్యువల్ డ్రామా ఆర్టిస్టేమో మరీ గొప్పగా అడిగేస్తాడు బేస్ వాయిస్‌లో ఆ సమయంలో చుట్టుప్రక్కల ఎవరైనా ఉన్నారేమో చూసుకోవాలి ఒకవేళ చూసినట్టయితే మనం అప్పివ్వక పోతే రాతిగుండె గల వాళ్ళక్రింద జమకట్టేస్తారు మనల్ని వీడెంత కఠినాత్ముడో అవసరానికి సహాయపడని వీడిదేం మానవత్వం? అనుకున్నా అనుకుంటారు అటువంటి పరిస్థితుల్ని తప్పించుకోవడానికైనా మనం అతగాడికి అప్పివ్వాలి యాభై, వందా పుచ్చుకున్నాడు ఇదివరలో చాలాసార్లు అడగ్గా, అడగ్గా ఏ అరుమాసాలకో, సంవత్సరానికో ఇవ్వడం – ఇచ్చేశాడు క్రితం సారి మాత్రం ఓ మూడొందలు పట్టుకెళ్ళి సంవత్సరన్నర చేశాడు దాంతో నాకు విసిగెత్తిపోయింది ఈ సారి అడిగితే ఇచ్చేది లేదు అని ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నాను

ఆ రోజు ఆదివారం –

కాస్త పనుండి ఆఫీసుకు వెళ్ళక తప్పింది కాదు పని చూసుకుని బయటపడబోతుండగా ఎదురయ్యాడు ముకుందరావు

'మీ గురించే – అన్నాడు

గుండెను గుండ్రాయితో కొట్టినట్టయింది

'చచ్చానురా దేవుడా' అని మనసులో అనుకుని నేను ఆదివారం ఆఫీసులో వుంటానని మీకెలా తెలుసు ' అని మాత్రం బయటకు అన్నాను

మంత్రవాది మహేశ్వర్

## గడుసులోకం –బాబు




'నిన్న సాయంకాలం నేనొచ్చేటప్పటికి వెళ్ళిపోయారు మీరు శంకరం కనిపించి చెప్పాడు రేపు ఆఫీసుకు వస్తున్నారని

'ఏమిటి విశేషాలు అడిగాను

ఏముంది ఇంటికి చుట్టాలొచ్చారు కాస్త ఇబ్బందిగా వుంది అఫ్‌కోర్స్ నెలాఖరు మీ దగ్గర వుండదని తెలుసనుకోండి కానీ నిన్ననే ఎరియర్స్ ఏవో వచ్చాయట కదా అందుకని " అక్కడితో ఆగాడు

'ఓరి దొంగపీనుగా ఆ విషయం నీకెలా తెల్సింది ఆఁ శంకరంగాడే చెప్పి వుండాలి వాడినడిగితే వాడేదో కూస్తే ఆ ఇన్‌ఫర్‌మేషన్ తో నా ప్రాణాల్ని తోడేయటానికి వెదవ ముఖం వేసుకుని వచ్చావా --' అనకుండా - అనుకుని నసిగాను

కానీ అతగాడదేం పట్టించుకున్నట్టు లేదు గొంతు సవరించుకోకుండానే- నా పరువు మీ చేతుల్లో వుందన్నాడు మీరు తప్ప మరో దారి లేదన్నాడు జీతం రాగానే చెల్లించేస్తాను అని ఆశ కూడా పెట్టాడు అక్కడితో ఆగకుండా 'వడ్డీకైనా సంపాదించి పెట్టమన్నాడు కన్నీటిబొట్లు రాల్చకపోయినా రెండు చేతులూ పట్టుకున్నాడు

ఇంక తప్పేట్టు లేదని జేబులోంచి తీసి అయిదొందలూ ఇచ్చాను

* * * * *

గంటలు రోజులయినట్టు, రోజులు మాసాలయ్యాయి అలా ఆరు మాసాలు దొర్లిపోయాయి

ముకుందరావు మూడు నాలుగు సార్లు కనిపించాడు గానీ డబ్బు సంగతి ఎత్తలేదు

నేనే ఆ విషయం ఎత్తుదామంటే రెండుసార్లు ఎవరెవరో క్రొత్తవాళ్ళున్నారు వాళ్ళముందు ఎత్తితే బావుండదని ఊరుకున్నాను

## సీతోపదేశం

ఇంక సహనం చచ్చిపోయింది

ఆ రోజు ఉదయమే అతనింటికి బయలుదేరాను

ఇంటికి ఓ పెద్ద తాళం కప్ప ఊరికెళ్ళినట్టు ప్రక్కవాటాలో వాళ్ళు చెప్పారు

చేసేది లేక ఇంటికొచ్చేశాను

'ఎవరికి బడితే వాళ్ళకి డబ్బు అప్పులివ్వడం, వాళ్ళ చుట్టూ తిరగడం' భార్యామణి చివాట్ల వర్షం కురిపించింది

నోరు విప్పలేక పోయాను

ఈ విషయమే మర్నాడు సీతాపతి దగ్గర ఎత్తాను దానికి అతను గట్టిగా నవ్వాడు 'అతగాడింక ఇచ్చినట్టే' అన్నాడు మరేం చేయాలి అని అడిగాను

అతను ఒక సూచన నా చెవిన పడేశాడు

దానిని యథాతథంగా ఫాలో అయి పోయాను

అంతే -

మరుసటి నెల జీతం తీసుకోగానే ముకుందరావు ఇంటికి పరిగెత్తుకొచ్చాడు

మళ్ళీ పాత అప్పు తీర్చకుండానే కొత్త అప్పు చేయడానికి వచ్చాడా అని ముందు కాస్త బయపడ్డాను

కానీ, అదేం కాదు

'ఇదిగో మీరిచ్చిన డబ్బు అయిదొందలు సారీ ఈసారి చాలా ఆలస్యమై పోయింది' అంటూ దానికి ఒక కారణాన్ని తగిలించాడు

మొత్తానికి ఏమైతేనేం తీసుకున్న డబ్బు ఇచ్చేశాడు

సీతాపతి నాకు శ్రీకృష్ణ భగవానుడిలా కనిపించాడు అతని ఉపదేశం ఏమిటని కదా అసలా రోజు ఏం జరిగిందంటే-

చూడు మిష్టర్ నీ దగ్గర అయిదొందలు తీసుకున్నాడు ముకుందం ప్రతిసారి కంటే పెద్ద మొత్తం ఆలస్యమైనా, మధ్యలో నీకు కనిపించినా అతను ఆ ప్రసక్తి ఎత్తకపోవడం చూస్తే నీకు ఎగనామం పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి అయితే నేను నార్త్‌లో వుండగా ఇటువంటి వాళ్ళకోసం ప్రయోగించిన ట్రిక్ నీకు చెప్తాను ముకుందం ఆఫీసులో పరువుగల వ్యక్తి అందుకే తన ఆఫీసులో ఎవరిదగ్గరా అప్పుచేయడు నీ పరిచయం, అడగలేని మనస్తత్వం తెలిసి నిన్ను పట్టుకున్నాడు వారానికొక కార్డు చొప్పున ఇలా వ్రాసి పోస్ట్ చెయ్యి మూడో కార్డు చేరక ముందే మీ ఇంటిముందు డబ్బుతో నిలబడతాడు ముకుందం అంటూ మోడల్ కార్డును ముందుంచాడు

డియర్

మీరు నా దగ్గర అప్పుగా తీసుకుని మాసాలు దాటి పోయింది దారుణమైన ఆర్థిక పరమైన ఇబ్బందిలో వున్నారని సహాయపడ్డాను అన్నమాట ప్రకారం మీరే ఇచ్చేస్తారని ఎదురు చూశాను

ఇబ్బంది కలిగించరని ఆశిస్తాను

ఇట్లు

అది కార్డు కావటం చేత, వ్రాత స్పష్టంగా వుండటం చేత, రంగుల్లో వ్రాయించటం చేత, తెలుగులోనే కావటం చేత ముకుందరావు అదోలా ఫీలయి వుంటాడని తీసుకున్న అప్పు తిరిగి ఇచ్చేయడం వల్ల తెలిసింది

కాదు

ఆరునెలలుగా అప్పుడప్పుడూ కనిపిస్తున్నా 'అప్పు' ప్రసక్తే ఎత్తకపోవడంతో మరీ అర్థమైంది

అనుబవంతో సీతాపతి చెప్పిన మాటలు నాకు కర్తవ్యాన్ని బోదించాయి మనసులోనే ఆ మహానుబావుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాను □